01ATP28F_01ATP28F.qxd 28-12-2024 PM 11:09 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 29 డిసెంబర్ 2024 | పేజీలు : 04


# రైతులు, విద్యుత్ గురించి మాట్లాడే.. నైతిక హక్కు వైసీపీకి లేదు

- I లక్షా 29 వేల కోట్లు మీ హయాంలో ప్రజలపై భారం మోపారు
- మీరు చేసిన పాపాలన్నీ ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి..
- వైసీపీ నిరసనలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

**రామగిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

అధికారంలోకి ఉండగా రైతుల గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా.. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యుత్ చార్జీలపై వైసీపీ శుక్రవారం నిర్వహించిన నిరసనలపై ఆమె తీవ్రంగా స్పందించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన ఒక ఫ్లాప్ షోను తలపించిందని ప్రజల నుంచే కాకుండా సొంత పార్టీ నాయకులు కూడా ఈ నిరసనను పట్టించుకోలేదన్నారు. వాస్తవంగా వైసీపీ అధ్యక్షుడు జగన్‌కి గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ విద్యుత్ చార్జీల గురించి మాట్లాడే నైతికత లేదని సునీత అన్నారు. వైసీపీ హయాంలో సీఎం హోదాలో పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ వారే నిరసనకు పిలుపునిచ్చారన్నారు. అసలు చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్యుత్‌చార్జీలు పెంచే ఆలోచన, అవసరం రెండు లేదన్నారు. 2019 నుంచి జగన్ ప్రభుత్వం ప్రజలపై 35వేల కోట్ల రూపాయల భారాన్ని వేసిందన్నారు. అంతేకాకుండా 1 లక్ష 20వేలకోట్లనష్టాల్లో విద్యుత్‌రంగాన్ని తోసేసిందన్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ ఆరోసికి ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ప్రతిపాదనలను జగన్ పంపారన్నారు. ఈ ప్రతిపాదనలు వచ్చిన 90 రోజుల్లోనే ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జీలపై నిర్ణయం తీసుకోవాల్సిన ఈఆర్‌సి ఎన్నికల దాకా ఆపారన్నారు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే కూటమి ప్రభుత్వమే విద్యుత్ చార్జీలను పెంచిందని దుష్ప్రచారం చేస్తూ రోడ్డెక్కడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, వారి కరపత్రిక విష రపచారం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని, ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు.



ఎమ్మెల్యే పరిటాల సునీత

# జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కండి

-నూతన జడ్పి సిఇఓకు జడ్పి చైర్మన్ సూచన



జడ్పి చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిఇఓ రామచంద్రారెడ్డి

**అనంతపురంసిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జడ్పి నూతన సిఇఒ రామచంద్రారెడ్డికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జడ్పి సీఈఓగా రామచంద్రారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ సీఈఓగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మను ఆయన కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తమవంతు సహకారాన్ని అందిస్తామని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు.

# మామిడిలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు

- ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ వెల్లడి

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో మామిడి తోటలకు ప్రస్తుతం పూత వచ్చే సమయం అయినందువల్ల తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యానవన శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ రైతులకు సూచనలు తెలియజేశారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకుమామిడి తోటలకు మొగ్గ లేదా పూత బదులు చిగురు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జిల్లాలోని మామిడి తోటలు పూతకు వచ్చే సమయం, కావున ఇటీవల కురిసిన వర్షాల వల్ల మామిడి తోటలో పూత లేదా పూ మొగ్గలు బదులుగా, చిగురు వచ్చే అవకాశం ఉందన్నారు. పూత మొగ్గలు తొందరగా, ఒకేసారి రావడానికి (13:0:45 7 గ్రాములు + ఏది అయినా సూక్ష్మధాతువు 2-3 గ్రాములు) ఒకలీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఇది వరకే 13:0:45 పిచికారి చేసిన రైతుకు 0:0:50- 3గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలన్నారు. తేనె మంచిపురుగు కనిపించిన తోటలో ఇమిడాక్లోప్రిడ్ 0:3 ఎంఎల్ లీటర్ నీనటిని కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గడం వలన బూడిద తెగులు సోకే అవకాశం ఉంది. వర్షాలు పడి నిలిచిపోయినందున ప్రస్తు వాతావరణంలో పుమొగ్గలపైన మంచు ఏర్పడడం వలన పూత నల్లగా మారి పిందె కట్టకుండా రాలిపోయే అవకాశం ఉన్నందున హెక్సా కొనజోల్ 2 ఎంఎల్ లేదా తయోక్సినేట్ మిథైల్ 1 గ్రాము, 0.3 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్‌తో కలిపి ఒక లీటరు నీటికి పిచికారి చేసుకోవాలన్నారు. జనవరి మొదటి వారం వరకు కూడా పూ మొగ్గలు రానట్లు అయితే ఒక సారి తేలికపాటి నీటి తడి ఇవ్వాలి, డ్రిప్ సౌకర్యం కలిగిన వారు, డ్రిప్ ద్వారా 0:0:50 అనే నీటిలో కరిగే ఎరువును 2.5 నుంచి 3 కేజీలు ఒక ఎకరాకు ఒకసారి వదులుకోవాలి. ఈ విధంగా చేసినట్లయితే మామిడిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో నష్టం జరగకుండా నివారించవచ్చన్నారు.



ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్

# చంద్రబాబు పాలనలో సాగునీటి రంగానికి స్వర్ణయుగం

- బీటీపీ ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తాం..ఎంపి, ఎమ్మెల్యేలు
- వచ్చే బడ్జెట్ లో రైతులకు పరిహారం కాలువకు అవసరమైన నిధులు తెచ్చుకుంటాం.ప్రభుత్వ విప్ కాలవ





సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ, బీటీ ప్రాజెక్టులోకి చేపపిల్లలను వదులుతున్న నాయకులు

**గుమ్మఘట్ట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో సాగునీటి రంగానికి తిరిగి స్వర్ణయుగం ప్రారంభమైందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మఘట్ట మండలంలో బిటిపి ప్రాజెక్టు ఆయకట్టుకు శనివారం సాగునీటి విడుదల చేసిన సందర్భంలో ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. అయిదేళ్ళ జగన్ రెడ్డి పాలనలో అట్టకెక్కిన జీడిపల్లి - బీటీపీ కాలువ పనులను త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామన్నారు. 2018లో ఈ ప్రాంత ప్రజల పట్ల ఉన్న ప్రేమ అభిమానంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.968 కోట్లు మంజూరు చేశారన్నారు 2019లో ఎన్నికల్లోపు దాదాపు 35శాతం పనులు పూర్తి చేయడం జరాగిందన్నారు. వైకాపా పాలనలో ఐదేళ్ళు ఉత్పత్తి హామీలతో రైతాంగాన్ని జగన్ మభ్యపెడుతూ వచ్చారని కాలవ ఎద్దేవ చేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం సభల్లో సీఎం హోదాలో స్వయాన జగన్ అమలు నోచుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జగన్ మోసపూరిత హామీలతో అర్ధాంతరంగా ఆగిపోయిన బీటీపీ పనులు మరో సారి చంద్రబాబు నాయకత్వంలోనే త్వరలో పునప్రారంభించ బోతున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇక్కడి రైతుల స్థితి గతులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే సురేంద్రబాబు తో కలిసి ఇప్పటికే శాసనసభలో వివరించడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన నేమకల్లు పర్యటనలో సీఎం దృష్టికి మరోసారి సమస్య వివరించగా, నిధులు మంజూరుకు ఆయన అంగీకరించారు. అర్ధాంతరంగా ఆగిన పనులు తిరిగి ప్రారంభించి రాబోయే రెండున్నర ఏళ్ళలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల ఉజ్వల భవిష్యత్తు దిశగా ప్రభుత్వం ఎంతో బాధ్యతాయతంగా పని చేస్తుందన్నారు. మేము ఏదైనా చేయలేకపోతే ప్రజలకు దండం పెట్టిపోతాం మినహా జగన్ లాగా తప్పుడు హామీలు మభ్యపెట్టే ప్రయత్నం చేయమని కాలవ స్పష్టం చేశారు. బీటీపీ ప్రాజెక్టు నిధుల మంజూరుకు సురేంద్రబాబుతో కలిసి సీఎం తో పాటు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులను కూడా కలవడం జరిగిందన్నారు. మరో సారి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి సీఎం, మంత్రుల సహాయ సహకారాలతో ప్రాజెక్టు పనులు తప్పక ముందుకు తీసుకెళ్ళతామన్నారు. తాము ఎల్లప్పుడూ ప్రలకు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు. బీటీపీకి ఈ సీజన్లో సాగునీరు విడుదల చేసే అద్భుతమైన అవకాశం రావడం నిజంగా తమ అదృష్టంగా బావిస్తున్నామన్నారు. సాగునీటి పంపిణీ నష్టాలపై అధికారులు ఒకటికి రెండు సార్లు లెక్కలు వేసుకొని ఎంత ఆయకట్టుకు నీరు ఇవ్వగలరో ముందే నిర్ధారించాలన్నారు. సాగు విస్తీర్ణం కాస్తా తగ్గినా పర్వాలేదు కానీ, పంట ఆఖరిలో నీరులేక ఎండిపోయే పరిస్థితి మాత్రం తేవద్దని హెచ్చరించారు. ఆయకట్టుదార్లకు అందుబాటలో ఉంటూ మెరుగైన దిగుబడి వచ్చేలా ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజు, సుబాన్ లతో పాటు ఆయకట్టుదార్లు, సంఘాల సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు కరేగౌడ మంజునాథ, మండల తెదేపా నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, అధికారుల తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు.

# ప్రజలపై విద్యుత్ భారం మోపింది జగన్ ప్రభుత్వమే..! ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త,**

విద్యుత్ చార్జీలు పెంచారంటూ వైసీపీ పార్టీ నాయకులు ఆందోళనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: ప్రజలపై విద్యుత్ భారం మోపింది జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు , తప్పుడు పనులు చేసింది చాలక చార్జీలు పెంచారంటూ ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు , గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి కమీషన్ల కోసం కక్కుర్తి పడి చేసిన తప్పుడు పనుల కప్పిపుచ్చుకోవడం కోసం నిరసనలు చేయడం సరికాదని జగన్ పై మండిపడ్డారు .కూటమి ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచలేదని అన్నారు . విద్యుత్ చార్జీలు పెంచారంటూ వైసీపీ నాయకులు ఆందోళనలు చేయడం వైసిపి నాయకులకు కొంచమైన సిగ్గు ఉండాలని ఆయన అన్నారు.గత వైసీపీ హయాంలో తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెరిగాయన్నారు. సెబీ ద్వారా విద్యుత్ కొనుగోలు ధరల్లో వ్యత్యాసాలను వివరించారు. జగన్‌రెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి రూ.1,750 కోట్లు లంచం తీసుకున్నట్లు అమెరికా ఎఫ్‌బీఐ కేసు నమోదు చేసి అధికారికంగా ప్రకటించిందని ఆయన అన్నారు . గతంలో జగన్ అవినీతి ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ బారం పడిందన్నారు . జగన్ కు వైసిపి నాయకులకు ఇవన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్లు జగన్మోహన్ రెడ్డి తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు . జగన్ అనుసరించిన విద్యుత్ విధానాల భారం ఇప్పుడు ప్రజలపై సర్దుబాటు చార్జీల రూపంలో పడిందన్నారు .



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,

# రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గంలో రహదారుల పరిస్థితిపై ఆర్‌అండ్ బి అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలోని ఆర్ అండ్ బి రహదారులు గుంతలు లేకుండా ఉండేలా చూడాలని, రహదారులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను తక్షణం తీసుకోవాలన్నారు. రహదారుల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిఈ బాల కాటమయ్య, ఏఈ కావ్య పాల్గొన్నారు.



ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

# పల్లె నూతన ఇంటి నిర్మాణం ఎంతో అద్భుతం

- పల్లె వెంకట కృష్ణ కిషోర్‌ను అభినందించిన మంత్రి, ఎమ్మెల్యేలు





పల్లె నివాసానికి వచ్చిన మంత్రితోపాటు ఎమ్మెల్యేలు, ఎంపిల దృశ్యాలు

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

నూతన ఇంటి నిర్మాణంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డిని మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర వర్గాలు ప్రశంసించారు. శుక్రవారం పివికెకె కళాశాల వద్ద నూతన గృహ ప్రవేశం చేసిన విషయం తెలిసిందే. పల్లె నూతన గృహ ప్రవేశం సందర్భంగా మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, పల్లె సింధూరారెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్‌రెడ్డి దంపతులకు శనివారం మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, అమిలినేని సురేంద్రబాబు, ఎంపి పార్థసారధి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, ఇతర ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు గృహ ప్రవేశ కార్యక్రమం సందర్భంగా శనివారం పల్లె కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసిఅభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లెసింధూరారెడ్డి, పివికెకె ఇంజినీరింగ్ కళాశాలచైర్మన్ పల్లె వెంకట కృష్ణకిశోర్‌రెడ్డి ఘనంగా ఆహ్వానించారు. ఈ నూతన గృహప్రవేశం సందర్భంగా పల్లె ఇంటికి పలువురు నేతలు ఇల్లు నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించారు.



# భైరవాని తిప్ప కుడికాలువకు సాగునీరు వదిలిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## బిటిపికి నీరు తెస్తా రైతులకు న్యాయం చేస్తా అమిలినేని

**బ్రహ్మ సముద్రం.డిసెంబర్. 28. ప్రభాతవార్త**

రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు కుడి కాలువకు నీటిని విడుదల చేయడం నా అదృష్టం ఎమ్మెల్యే అమిలినేని వచ్చే బడ్జెట్ లో రైతులకు పరిహారం కాలువకు అవసరమైన నిధులు తెచ్చుకుంటాంప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుహంద్రీనీవా, తుంగభద్ర ప్రాజెక్టుల నుంచి సాగు నీరు అందని ప్రాంతం ఏదైనా ఉంది అంటే అది కళ్యాణదుర్గం ప్రాంతం మాత్రమే అని అలాంటి నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీకి నీళ్లు తీసుకువచ్చే కాలువ పనులు పూర్తి చేయడానికి ముందుగా భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు నేడు 2025 బీటీపీ ఆయకట్టు రైతుల సమావేశానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ లోకి 6.48 లక్షల చేప పిల్లలను వదిలి, కుడి కాలువ ఎడమ కాలువలకు అధికారులతో కలసి ఎంపీ, ఎమ్మెల్యేలు తూము గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతం ఎక్కువగా ఉద్యాన పంటలకు నిలయంగా ఉందని, అలాంటి ప్రాంతానికి సాగునీరు అందిస్తే మరింత ఎక్కువగా రైతులు పంటలు పండిస్తారాని, త్వరలోనే కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేసి బీటీపీతో పాటు 114 చెరువులకు నీళ్లు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బంది లేకుండా బీటీపీ కింద ఉన్న ఆయకట్టు చివరి పొలం వరకు నీళ్లు ఇచ్చి తీరుతామని చెప్పారు... ఈ ఏడాది కుడి కాలువ కింద 1760 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నాం.నీటిని విడుదల చేయడం నా అదృష్టంగా బావిస్తున్నా.రెండున్నరేళ్లలో నీళ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం.. గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడలేదు.కరెంట్ చార్జీలు పెంచారని వైసీపీ శ్రేణులు ధర్నా చేయడం సిగ్గు చేటు, గత ప్రభుత్వం చేసిన తప్పులు, పెంచిన చార్జీలే తప్ప టీడీపీ ప్రభుత్వం ఎలాంటి విద్యుత్ చార్జీలు పెంచలేదు ఆగిన ప్రాజెక్ట్‌లు అన్ని తిరిగి ప్రారంభిస్తున్నాం.. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణత కలసి ముఖ్యమంత్రిని కలసి బీటీపీతో పాటు 114 చెరువులకు నీళ్లు అందించేందుకు కృషి చేస్తాం.. ఈ కార్యక్రమంలో పార్ల మెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ.రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు.కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలి నేని సురేంద్ర బాబు.అర్ డి ఓ.సోమేష్ బాబు.జడ్ పి టి సి.ప్రభావ త మ్మ.కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు.బిటిపి చైర్మన్ లు నాగరాజు సుబహాన్.పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కుడి ఎడమ కాలువలకు చెందిన రైతులుపాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0ని సద్వినియోగం చేసుకోండి

- నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన
- క్యాంప్‌కార్యాలయంలో హౌసింగ్, మున్సిపల్ అధికారులతో సమావేశం

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

పట్టణ ప్రాంతాల్లో నివశిస్తూ పేదల కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యం చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిగతా 3 లో...



క్యాంప్‌కార్యాలయంలో హౌసింగ్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

02ATP27_02ATP27.qxd 28-12-2024 PM 10:36 Page 1



# ముగిసిన రెవెన్యూ సదస్సులు

## మండల వ్యాప్తంగా 200 అర్జీలు

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 28 ప్రభాతవార్త.

మండల పరిధిలోని భైరవాణి తిప్ప గ్రామము నందు మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించ డం జరిగింది. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి.ఆర్ ఐ నాగిరెడ్డి వి ఆర్ ఓ లు స్థానిక నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల యందు లి భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్య క్రమం నిర్వహించ డం జరిగిందనీ కావున రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా జరిగిన రెవెన్యూ సదస్సులో 200 అర్జీలు అందినట్టు తాసిల్దార్ సుమతి తెలిపారు అందులో 121 రెవెన్యూ. 72 సర్వే. 7 పంచాయతీ సమస్యలు వచ్చినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రభావతమ్మ రాష్ట్ర కురువ అధ్యక్షుడు నీల స్వామి వన్నూరు స్వామి మల్లికార్జున పాల్గొన్నారు.

# ఎంపీడీఓపై వైసిపి నాయకులు దాడి చేయడం అమానుషం

రాయదుర్గం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ బి.వింకటరమణ (బాబు)..ఫైల్ ఫోటో

విధి నిర్వహణలో ఉన్న అధికారిపై వైసిపి నాయకుడు సువర్శన్ రెడ్డి దాడి చేయడం అమానుషం వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి పై వెంటనే రైడీ షీట్ కేసు నమోదు చేయాలని ఆమ్దీ్మ పార్టీ వెంకటరమణ బాబు పత్రిక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీఓ వైసిపి నాయకులు దాడి చేయడం పై మంచిది కాదని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమ్ఆద్మీ పార్టీ బి.వెంకటరమణ బాబ ప్రభుత్వాన్ని కోరారు. చిన్న చిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ప్రభుత్వం అధికారులపై అనేక చోట్ల దాడులు జరిగాయని గుర్తు చేశారు. ఇది ఎవరికీ నాయకులకు మంచిది కాదన్నారు. దాడి చేయడం అమానుషమని స్వతంత్రము వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఎస్సీ ఎస్టీ బీసీ నేటికీ దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు ఈ విషయము మీద స్పందిచాలని మరెప్పుడు అధికారులపై దాడులు జరుగకుండా కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని దాడికి పాల్పడిన వారిపై శాఖ పరమైన చర్యలకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని బాబు కోరారు.

# మద్యం స్వాదీనం.. కేసు నమోదు..ఎస్సై

డి.హీరేహాళ్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



స్వాదీనం చేసుకున్న మద్యంను చూపుతున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

అక్రమంగా విక్రయిస్తున్న ఏపి మద్యంను స్వాదీనం చేసుకుని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం తనకు అందిన సమాచారం మేరకు డి.హీరేహాళ్ మండలంలోని జాజరకల్లు గ్రామంలో తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టగా ఆదినారాయణ అనే వ్యక్తి వద్ద నుండి 17ఏపి మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

# అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

### -సిపిఎం కార్యదర్శి కోరి నాగరాజు.

కణేకల్లు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనాయ చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోరి నాగరాజు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగా నిర్మాత డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమంటే పరోక్షంగా రాజ్యాంగాన్ని తిరస్కరించడమే అవుతుందన్నారు.ఈ నేపథ్యంలోనే వామపక్ష పార్టీలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి చేసిన అవమానకర వాఖ్యలను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 30వ తేదీన దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అభ్యుదయ, వామపక్ష అబిమానులు, సామాజిక సంఘాల నాయకులు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతిఒక్కరు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకడి శర్మ, దాదాపీర, ఫక్రుద్దీన్, రంగా తదితరులు పాల్గొన్నారు.

# చక్రవర్తిని పరామర్శించిన ప్రజా సంఘాల నేతలు

కంబదూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త



చక్రవర్తిని పరామర్శిస్తున్న ప్రజా సంఘాల నేతలు

టిడిపి నాయకుల దాడిలో గాయపడి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి నేత చక్రవర్తిని శనివారం కంబదూరు మండలం ఎస్సీ, ఎస్టీ, జేఏసి, ప్రజా సంఘాల నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. వారికి మనో ధైర్యం కల్పించారు. అనంతరం ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తి మీద మూకుమ్మడిగా దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలను చేతుల్లోకి తీసుకోవడం తప్పని ఖండించారు. బిజెపి మాజీ మండల కన్వీనర్ చక్రవర్తిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల అధ్యక్షులు డాబా రమేష్, ఎరుకుల సంఘం నాయకులు జయరామ్, బిజెపి నాయకులు గోపాల్ మారెప్ప తదితరులు ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం చక్రవర్తిని అనంతపురంకు తరలించినట్లు సమాచారం.

# తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు

డి.హిరేహాళ్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

గత కొద్ది రోజుల క్రితం పిట్టినింటి నుండి మెట్టినింటికి వెళ్తానని చెప్పి ఎక్కడికి వెళ్ళిందో ఏమైందో ఆచూకి తెలియలేదని తల్లి ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు డి.హీరేహాళ్ మండలంలోని దొడఘట్ట గ్రామానికి చెందిన ఓ మహిళకు గత 10సంవత్సరాల క్రితం పెళ్లైందని, నలుగురు పిల్లలు ఉన్నట్టు తల్లి ఫిర్యాదులో పేర్కొందన్నారు. గత 10రోజుల క్రితం పుట్టింటి నుండి గుమ్మఘట్ట మండలంలోని తన భర్తకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిందని ఫిర్యాదులో తెలిపిందన్నారు. భర్త వద్దకు వెళ్లలేదన్న సమాచారం అందడంతో బంధువులను, ఇతర చోట్ల విచారించినా ప్రయోజనం లేకపోయిందని, ఎక్కడికి వెళ్లిందో దిక్కుతోచక పోవడంతో ఫిర్యాదు ఇస్తున్నట్లు తల్లి చెప్పిందని, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై చెప్పారు.

# విద్యార్థుల మధ్యాహ్నం భోజనం నాణ్యతలో రాజీ పడొద్దు..! ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త,



విద్యార్థినీలతో మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

పట్టణంలోని బాలికల హైస్కూల్ లో కూటమి ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలో అధికారులు, ఉపాధ్యాయులు, మిడ్డే మిల్స్ ఏజెన్సీ నిర్వాహకులకు విద్యార్థినిలకు మధ్యాహ్నం భోజనం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని ఎమ్మెల్యే రాజు ఆదేశించారు. మడకశిర పట్టణం శనివారం మధ్యాహ్నం ప్రభుత్వ బాలికల పాఠశాలను ఎమ్మెల్యేరాజు ఆకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం తయారీ విధానం, వంటశాల శుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్నభోజనం తయారీలో వాడే వంట సామగ్రిని కూడా ఎమ్మెల్యేపరిశీలించారు. విద్యార్థులు మధ్యాహ్నభోజనం ఇష్టంగా తింటున్నారా ఇంకాఏమైనా మార్పులుచేయాలా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాల సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర విషయాలను ఉపాధ్యాయులు, ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను త్వరలోనే తీరుస్తామని అధికారులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిఎంఈఓ భాస్కర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పాఠశాలఉపాధ్యాయులు, టీడీపీమండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, హాస్పిటల్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు బలరాం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



రథోత్సవం లాగుతున్న భక్తులు.

మండలం లోని రాయంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి రథోత్సవాన్ని శనివారం భక్త శ్రద్దలతో నిర్వహించారు. కార్తీక మాసం పుర్కరించుకొని ప్రతి ఏడాది గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ లో భాగంగా స్వామివారికి ఉవయాన్నే పంచామృత అభిషేకం, కుంకుమార్చన, పుష్పలంకరణ, వస్త్రాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం రథాన్ని పూలతో అందంగా అలంకరించి స్వామివారి ప్రథమాన్ని ప్రతిష్టించి గ్రామ పుర వీధుల్లో నందికోలు యువకుల నృత్యాలు నడుమ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గాజుల దుకాణాలు, బొమ్మల దుకాణాలు విరివిగా వెలిసాయి.

# పులేరు హైస్కూల్లో 10వ తరగతి మోడల్ పేపర్లు పంపిణీ

### -జీనవాండ్లపల్లి సాయికృష్ణ ఆధ్వర్యంలో యుటిఎఫ్ మోడల్ పేపర్లు వితరణ

గోరంట్ల, డిసెంబర్ 28 పభాతవార్త



మోడల్ పేపర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన మోడల్ పేపర్లను శనివారం పులేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇన్‌చార్జ్ హెచ్ఎం లక్ష్మీనరసింహులు అధ్యక్షతన దాదాపు 40 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు పాళ్యం మురళి మాట్లాడుతూ విద్యార్థులు యుటిఎఫ్ మోడల్ పేపర్లను బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మన ఊరికి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గోరంట్ల మండల అధ్యక్షులు మురళి, గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తి, క్రిష్టప్ప, నాగేష్, ఓబులేసు, వెంకటేష్, గంగాధర్, నాగరాజు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సూర్యఘర్ సోలార్ ప్లాంట్ ప్రారంభం



పిఎం సూర్యఘర్ సోలార్ ప్లాంట్‌ను ప్రారంబి ,స్తున్న ట్రాన్స్‌కో అధికారులు

రామగిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామంలో పిఎం సూర్యఘర్ సోలార్‌ప్లాంట్‌పై విద్యుత్‌శాఖ అధికారులు, ప్రాజెక్టు ప్రతినిధులు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డిఈ శ్రీనివాసులు, ఏడి లక్ష్మినారాయణ, ఏఈలు వెంకటేశులు, రామాంజినేయులు, ఎల్ఎంలు గోపాలకృష్ణ, పరమేశ్వరతోపాటు సన్‌మిత్ర డీలర్ ప్రతినిధులు ముత్యాలప రైతులకు, వ్యాపారస్తులకు దీనిపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన సబ్సిడి పథకం ద్వారా గరిష్టంగా రూ.78వేలు లబ్దిపొందవచ్చని తెలిపారు. ప్రతినెల 90 శాతం విద్యుత్‌చార్జీలు తగ్గించుకోవచ్చన్నారు. సోలార్ ప్యానల్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ మీరు వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటరు ద్వారా విద్యుత్ సంస్థకు విక్రయించి ఆదాయం పొందవచ్చన్నారు. దీనిపై రైతులు, వా ్యపారస్తులు అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటి కోసం బ్యాంకులలో రుణాలు కూడా ఇస్తారన్నారు. మొదట పేరూరులో ఎల్ఎం గోపాలకృష్ణ, సూర్యఘర్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్నారు. దీనిని అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# నవోదయలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు





మాట్లాడుతున్న సిఐ జనార్ధన్



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించిన క్రీడోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, విద్యాలయం పూర్వ విద్యార్థి సైంటిస్ట్ సందీప్‌లు హాజరయ్యారు. క్రీడోత్సవాల్లో భాగంగా అతిథులకు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి వందనం తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించి సమావేశంలో సిఐ జనార్ధన్ మాట్లాడుతూ కర్నూల్‌లో తాను చదువుకునే రోజుల్లో క్రీడా పరిస్థితులను వివరించారు. క్రీడలు శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, సత్‌ప్రవర్తన, కష్టపడి పనిచేసే గుణం వుండాలన్నారు. సైంటిస్ట్ సందీప్, ఎస్ఐ నరేంద్రలు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువును ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చదువు పట్ల ఉత్సాహం కనబరచాలని సూచించారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ తాను హైస్కూల్‌లో చదివే రోజుల్లో నిద్యా విధానం ఏ విధంగా వుండేదో వివరించారు. అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు అందుబాటులో వుండేవారు కాదన్నారు. అయినా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు అటువంటి సమస్యలు లేవన్నారు. అదేవిధంగా నూతన సంవత్సరాన్ని మొక్కల పంపిణీతో ప్రారంభిద్దామని ప్రిన్సిపాల్ నాగరాజు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు గోపాల్‌నాయక్, సత్యసాయి జిల్లా కార్యదర్శి జయ, నాయకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులందరికి వారు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాజారెడ్డి, అంబురాజన్, వన్నూరువలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం



అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమం గురుస్వామి శేషాద్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ధరించిన అయ్యప్ప భక్తులకు కుందుర్పి గ్రామ దాతలు ప్రతి సంవత్సరం జనవరి 10వ తేది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములకు నిత్యాన్నదానం దాతలుగా నిలిచి ప్రతి సంవత్సరాం దాత ప్రభులుగా 12 సంవత్సరాల నుంచి ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతేకాక అయ్యప్ప స్వామి దేవాలయంను నిర్మించడానికి దాతగా ముందుకు రావాలని గురుస్వామి శేషాద్రి స్వామి తెలిపారు.

# రససిదేశ్వర ఆలయానికి రోడ్డును మంజూరు చేయాలని ఎంపికి వినతి



ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

రాయదుర్గం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

పట్టణానికి ఆనుకొని ఉన్న కొండలో వెలసిన శ్రీ రససిద్దేశ్వర స్వామి ఆలయానికి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆలయ పూజారి సిద్దప్ప, కమిటి సభ్యులు ముత్తయ్య, అంజినేయులు, శేఖర్ తదితరులు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ నేపథ్యంలో పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎంపిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపై వెలసిన రససిద్దేశ్వర దేవస్థానంకు పూజలు చేయడానికి అనేకమంది భక్తులు పోతుంటారని, కావున ఆ దేవాలయానికి పోవుటకు 3కిలోమీటర్ల రోడ్డును మంజూరు చేయాలని కోరారు. స్వామివారికి దర్శనం కోసం పోవు భక్తులు, ప్రజలకు వాహనలు పోవడానికి, రావడానికి చాలా ఇబ్బంది కరంగా ఉందని, పట్టణంలోని సిద్దేశ్వరకాలనీ నుండి దేవస్థానం వరకు సిసి రోడ్డు నిర్మాణంకు అనుమతి ఇచ్చి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తప్ప, తిప్పేరుద్ర, రవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ పై దాడి హేయమైన చర్య

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అబివృద్ధి అధికారి జవహర్‌బాబు పై దాడి చాలా హేయమైన చర్య అని మండల పరిషత్ అబివృద్ధి అధికారి కొండన్న పేర్కొన్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ తమ సిబ్బందితో మరియు అన్ని సచివాలయాలలో దాడికి నిరసనగా నల్లబ్యాడ్జిలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడిఓ కొండన్న మాట్లాడుతూ ఎంపిడిఓ జవహర్‌బాబుపై దాడి చేసిన నింధితులపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితున్ని పరామర్శించి నింధితులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఎంపిడిఓ సిబ్బంది.

# కేన్సర్ నిరోధక టీకా పై అవగాహన



సెమినార్ కు హాజరైన వైద్య నిపుణులు

హిందూపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త

జననేంద్రియాల కాన్సర్ జబ్బులు నివారించే హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిల్లోమ వైరస్ వ్యాక్సిన్) టీకా వినియోగ ఆవశ్యకత పై అఖిల భారత చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య, యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్త నిర్వహణలో 4 వ జాతీయ సమావేశం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో పట్టణం లో శనివారం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య ప్రతినిధిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, హిందూపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాల విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ డా.కె. కేశవులు పాల్గొన్నారు. 2010 సంవత్సరం నుండి ఈ టీకా అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సిన అవసరం ఉందని డాక్టర్ కేశవులు సెమినార్ లో పేర్కొన్నారు. 914 వయసు పిల్లలకు ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు, 1545 మధ్య వయస్సు వారికి ఆరు నెలల వ్యవధిలో మూడు సార్లు ఈ టీకా ఇవ్వవలసి ఉంటుందని వివరించారు. భారత ప్రభుత్వం త్వరలో ఈ టీకాను ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ఉచితంగా ఇచ్చే ప్రయత్నం చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కాన్సర్‌నిరోధించే ఈటీకాపై ప్రజలలో అవగాహన తీసుకురావలసిన అవసరం ఎంతైనా వున్నదని పలువురు డాక్టర్లు అభిప్రాయపడ్డారు.

# జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్, పెయింటింగ్ పరీక్ష

### -పోటీల్లో కోడూరు జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

చిలమత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త



బహుమతి అందచేస్తున్న దృశ్యం



ప్రశంసాపత్రాలను చూపుతున్న దృశ్యం

ముంబైకి చెందిన వారు జాతీయ స్థాయిలో రంగోత్సవ్ సెలబ్రేషన్ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్‌లో కోదూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేతిరాత, కలరింగ్ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్, క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు నవీన్‌తాజ్ తెలిపారు. క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు నవీన్‌తాజ్ పర్యవేక్షణలో ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 18మంది మూడు రకాల మెడల్స్‌కు అర్హత సాధించారు. వీరిలో బెస్ట్‌ఆర్ట్ మెరిట్ అవార్డును 10వ తరగతికి చెందిన లియాజ్ సాధించాడు. వీరిలో సంజన స్నేహలతద, శ్రీజ, దిలీప్‌కుమార్, అనూష, సాత్విక పల్లవి, సౌజన్య బంగారు పతకాలు సాధించారు. భార్గవి, దీక్షిత్, కుమార్, గోపిచంద్, అరుణ, సంగీత వెండి పతకాలు సాధించారు. లహరి, తోఫిక్, హంస, నిఖిల్, రిత్విక్ కాంస్య పతకాలు సాధించారు. వీరికి ముంబై వారు పతకాలను పంపించారు. ఈ పతకాలతో పాటు 110 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలను గత 23వతేదీన పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపధ్యాయ సిబ్బందితో కలిసి పతకాలు, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. అంతేకాకండా మెడల్స్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అంతేకాకుండా బండారు. వెండి, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడానికి నిర్వాహకులు అవకాశం కల్పించినట్లు క్రాఫ్ట్ ఉపాధాక్యయురాలు నవీన్‌తాజ్ తెలిపారు. అన్ని పతకాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, మండల స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

హిందూపురం టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప మాలధారణ భక్తులకు మున్సిపల్ కౌన్సిలర్ మద్దన జయప్ప సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజల్లో జయప్ప పాల్గొన్నారు అనంతరం అయ్యప్ప మాలధారణ భక్తులకు బిక్ష వడ్డించారు ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు జయప్పను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరో ప్లాంట్‌ను మంజూరు చేయండి

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని జుంజురాంపల్లి , గ్రామదట్ల గ్రామాలలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రెండు గ్రామాలలో ఆరో ప్లాంట్లను మంజూరు చేయాలని సర్పంచులు రాజశేఖర్‌రెడ్డి, వన్నూరుస్వామిలు కోరారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు వారు వినతిపత్రం అందించారు. గ్రామాలలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రెండు గ్రామాలలో పంచాయితీలలో తాగునీరు ఉప్పు నీరుగా మారడంతో ప్రజలు తాగేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జుంజిరాంపల్లి, గ్రామదట్ల గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంపి నిధులతో ఆరో ప్లాంట్లను మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ త్వరలోనే రెండు గ్రామాలకు ఎంపి నిధుల ద్వారా ఆరో ప్లాంట్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతు, టిడిపి నాయకుడు బట్టి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు

మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తన మోటార్ సైకిల్ పై రవాణా చేస్తుండగా పట్టుకొన్నట్లు ఎక్సైజ్ ఇన్స్‌క్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. అందిన సమాచారం మేరకు కర్ణాటక నుండి అక్రమంగా మోటార్ సైకిల్‌లో 103కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు తీసుకువస్తుండగా అతన్ని పట్టుకొని మద్యంను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై పవన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

